**1980 సంక్రాంతి కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి రు. 116/- గెలుచుకున్న కథ**

మనిషిని శారీరకంగా హింసించడంకంటే, ప్రచ్ఛన్నమైన అతని కోర్కెల అయువుపట్లను నొక్కడం అమానుషం మాత్రమే కాదు, ఆ కోర్కెల్ని ప్రోత్సహించడమే!

# "పంథొమ్మిది వందల నలభై ఎనిమిది అక్టోబరు ఇరవై ఏడో తారీఖున నేను పుట్టానుట.

నేను పుట్టగానే ఏడ్చే వుంటాను. ఎందుకంటే నేను ఒకవేళ ఈ ప్రపంచంలోకి రాగానే ఏడవకుండా గంభీరంగా ఉండటానికి ట్రై చేశాననుకో, అప్పుడు జనం ఊరుకోరు. డాక్టర్లు, మంత్రసానులు, ఇంకా చుట్టుప్రక్కల జనం ఏడ్చేదాకా చావబాదుతారు. అలా పసిగుడ్డు ఏడిస్తే గాని వీళ్ళకి తృప్తిగా వుండదు.

సో.... నేను పుట్టగానే నన్ను ఏడిపించారు. నేను ఏడిచాను. నేను ఏడవగానే అంతా సంతోషించారు.

సినిమాల్లో చూపించినట్లు, లోపలి గదిలో ఇల్లాలు పురిటి నొప్పులు పడుతూంటే, పెళ్ళైన మర్నాడే అర్జెంటుగా గర్భాదానం చేసిన మొగవాడు-మొగుడనొచ్చుగా- బయట గాభరాగా తిరుగుతూంటాడు. లోపల కెవ్వుమని పసివాడి' ఏడుపు వినగానే 'వీడి' ముఖం విప్పారుతుంది.

అలా మనం ఏడవకపోతే బాధపడేది. ఏడిస్తే సంతోషించేది. ఈ జనం అన్న మాట ..."

శివపాదం. గడియారం మూడుగంటలు కొట్టటం విన్నాడు ఇంకా రెండుగంటలు. ఒక్కసారి దీర్ఘంగా నిట్టూర్చాడు.

టైం వేస్టు చేసుకుంటున్నాడేమో ఇతను? ఈ రెండు గంటల కాలాన్ని సద్వినియోగం చేసుకోమని చెప్పడం ఎలా? ఏమైనా మధ్యలో మాట్లాడించ దలుచుకోలేదు శివపాదం. తను విన్నా వినకపోయినా అతను చెప్పుకుపోతాడని తెలుసు. ఎవరూ వినేవాళ్ళు లేకపోతే గోడకైనా చెబుతాడు అతని కథ.

"ఈ ముప్ఫైఏళ్ళనుంచీ జనాన్ని- ముఖ్యంగా మా యింట్లో జనాన్ని సంతోష పెట్టడానికి నేనెప్పుడూ ప్రయత్నిస్తూనే వున్నాను ఏడ్చికాదు. అంతో ఇంతో సంపాదించి.

ఎలా వచ్చిందో తెలీకుండానే మెలికలు తిరిగిన పాముల ముద్రతో ఒక చక్కటి కాగితం వచ్చింది చేతికి. దానినే డిగ్రీ అంటారు. ఉద్యోగం దొరికినవారు, ఇహ దొరకదనుకున్నవారు, దాన్ని ఒక ఫ్రేమ్‌లో బంధించి, గోడకు తావడం చేస్తూంటారు.

నాకూ వచ్చింది. బి. ఏ డిగ్రీ. అది రాక మునుపు యెప్పుడు వస్తుందా అన్న ఆదుర్దా", వచ్చాక యెందుకు వచ్చిందా అన్న దుగ్ధ.

ఉద్యోగంకోసం నేను చేసినన్ని ప్రయత్నాలు ఈ భూమ్మీద యింకెవరూ చేసి వుండరు. నా కుటుంబ సభ్యుల దయనీయ చిత్రీకరణ నేను చెయ్యను. చేస్తే "మేం అంత సుఖంగా బ్రతుకు తున్నామా?" అని నన్ను తిడతారు వాళ్ళు. అంటే అర్థ మయిందా? వాళ్ళ బ్రతుకుల గురించి నేనేం చెప్పినా తక్కువే అవుతుంది. అటు వంటి పరిస్థితుల్లో డిగ్రీ చేతులో వుంచుకుని ఏడేళ్ళవరకూ ఒక్క రూపాయి నిజంగా ఒక్క రూపాయి కూడా నేను సంపాదించకుండా యింట్లో వున్నానంటే అది నా అసమర్థతేమో అన్న నిజం నన్ను పీడిస్తూండేది.

సంవత్సరన్నర క్రితం నేనొక పని చేశాను. అది మంచి పనా చెడ్డపనా అన్నది తర్కించ దలుచుకోలేదు. ఇప్పుడు చెప్పే నా కథలోనూ కేవలం "జరిగిందిది" అని చెప్పడం తప్పితే నేను చేసిన పనిని సమర్థించుకోవడానికి టైమ్ చాలా తక్కువగా వుంది.

మనిషిని మనిషి కాళ్ళెందుకు పట్టుకుంటాడు? వినటానికి, చూడటానికి ఎబ్బెట్టుగా వుండొచ్చు. కానీ మానాన్న పట్టుకున్నాడు.

బుచ్చిలింగాన్ని బ్రతిమాలి మా నాన్న అతని వద్ద ఉద్యోగానికి కుదిర్చాడు నన్ను. నాకు తల్లీ, తండ్రీ, గురువు, అన్నీ వారేనని చెప్పాడు. బుచ్చిలింగంగారు ఎక్కడికి వెడితే నన్నూ అక్కడికే వెళ్ళమని చెప్పాడు. సంవత్సరందాకా ఆయనను వదిలి ఇంటికికూడా రావద్దన్నాడు.

ఉద్యోగం కోసం ఎంతోకాలం విసిగి




# ఇజం

ప్రసన్నకుమార్ సర్రాజు

వేసారి వున్న నేను సంవత్సరం కాదు· పది సంవత్సరాలైనా. నాకంటూ నా పొట్ట పోషించుకుంటే అంతే చాలనుకున్నాను. అన్నిటికీ తలూపాను.

బుచ్చిలింగం వద్ద వుండి. అతని కాంట్రాక్టులు అన్నీ దగ్గరుండి పర్యవేక్షించటానికి నియమించబడ్డాను.

అతను నాకిచ్చే నూటయాభైలో యాభై రూపాయలైనా ఇంటికి పంపాలనే ప్రయత్నంలో చాలా కష్టపడేవాడిని.

బుచ్చిలింగంలో వున్న శాడిజం నేను ఎవ్వరిలోనూ చూడలేదు. కథల్లో చదవలేదు. హిట్లర్ శాడిస్టా? ఏమో! చైనా చక్రవర్తి సరదాకి మనుష్యులను వేటాడేవాడా? ఏమో!

బుచ్చిలింగం వాళ్ళెవరూ చేసిన పనులు చేయలేదు గానీ, వాళ్ళు చేయని పనులు చేశాడు.

నేను నా చిన్నతనంలో మా యింటి ప్రక్క కుర్రాడిని చాలా శ్రద్ధతో గమనించేవాడిని. వాడు ఒక విచిత్రమయిన పని చేసేవాడు. మిట మధ్యాహ్నం పూట చెప్పులు లేకుండా ఎండలోకి ఏమాత్రం రాలేని సమయంలో వంటింట్లో అలమారులో వుండే బెల్లం డబ్బానో పంచదార డబ్బానో బయటికి పట్టుకొచ్చేవాడు. దానినిండా ఎర్ర చీమలు వుండేవి. కాలిపోతున్న ఎండలో గచ్చుమీద తీరికగా కూర్చుని, డబ్బా నేలమీద గట్టిగా కొట్టేవాడు. జలజలా రాలేవి చీమలు. వెంటనే ఎటు పోవాలో తెలియని కంగారుతో ఆ మండిపోతున్న నేలమీద అటూ ఇటూ పరుగెత్తేవి అది ఒక్క సెకండ్ మాత్రమే. మరుక్షణంలో నల్లగా మాడి ముడుచుకు పోయేవి. కాస్త ఏమరిపాటుగా లేని చీమలు యింకా డబ్బామీద వుండేవి. మళ్ళీ అంతే. అలాగ ఆ దృశ్యాన్ని తనివి తీరా చూసేవాడు మురిసిపోతూ· యెప్పుడైనా డబ్బాకి చీమలు పట్టి లేకపోతే గిలగిల్లాడి పోయేవాడు. బెల్లంముక్క నేలమీద పెట్టో యెలాగో కొన్ని చీమల్ని "గాదర్" చేసేవాడు. అది తప్పు అని తెలి

అత్యున్నతమైన మృదువైన కాటన్
ట్యాంగో® అండర్‌వేర్లు
ట్యాంగో® బనియన్లు

వార్తలకు, వ్యాఖ్యలకు
"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.
డా॥ దేవర, ఫోన్ 551, మార్వాడి గుడివద్ద, తెనాలి.
బ్రాంచి : 5/1, బ్రాడీపేట, గుంటూరు-2

ఉచితం ఉచితం ఉచితం
తెల్ల మచ్చలు
ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address
GAUTAM CHIKITSALAYA
(S-DD)
P.O. KATRI SARAI (GAYA)

సినా నేను కూడా చూసూ వినోదిస్తుండే వాడిని.

ఎన్నో సంవత్సరాలుగా యింట్లో దరిద్రాన్ని చూసి అనుభవించిన నేను బుచ్చిలింగం యిచ్చే నూట యాభై కోసం పదిమంది బుచ్చిలింగాలనైనా సహించగలను అనుకునేవాడ్ని. కేవలం అతన్ని శాడిస్ట్ అని అందమైన మాటతో చెప్తే నీకు తెలియదు కొన్ని వుదాహరణలు చెపాను.

కాఫీ అయినా యిప్పించకుండా తిప్పేవాడు నన్ను. పొద్దున వెళ్ళినవాళ్ళం తిరిగి తిరిగి రెండు గంటలకు యింటికి చేరేవాళ్ళం. నా మకాం అక్కడే భోజనం మాత్రం అక్కడ కాదు. రెండున్నరకి భోజనం వచ్చేది. అన్నిరకాల పదార్ధాలు యెదురుగా పెట్టుకునేవాడు. ఆరగిస్తున్నప్పుడు మొహమాటపడడు. నేను వాడి భోజనం పూర్తయ్యేదాకా ఎదురుగా నిల్చోవాలి. ఒళ్ళు తూలుతున్నా. ఆకలికి ప్రేగులు నకనకలాడుతున్నా. వాడు తినే పదార్థాల మసాలా వాసన పిచ్చెక్కిస్తున్నా నేను అలానె నిల్చోవాలి. అదీ మామూలు మొహంపెట్టి. ఈ బాధ వినడానికి చాలా సింపుల్‌గా వుంటుంది. కానీ అనుభవిస్తే గానీ తెలియదు. అటువంటి అనుభవాలు కలగటంకూడా ఎవరికైనా అరుదే. వాడు అంతా ముగించి బ్రేవ్‌మని త్రేన్చాక ఇక నన్ను వెళ్ళమని సైగచేస్తాడు. అప్పుడు నేను సెలవు తీసుకుని బయటపడి హోటల్‌కి వెడితే భోజనం ఏముంటుంది మూడుగంటలకి? ఏ బ్రెడ్డో తిని ఆకలి తీర్చుకునేవాడిని.

వసారాలో కుర్చీ వేసుకుని కూర్చునేవాడు. నేను ప్రక్కనే నిలుచునేవాణ్ని. అంతలో ఎవడో ఇంటిముందునించి వెళ్ళేవాడు. వాడు వెళ్ళటం చూసికూడా ఊరుకుని, ఐదునిముషాలు పోయాక, "వాణ్ని కేకేసుకురా.... అర్జంటు. ఇక్కడున్నట్టు రావాలి! అనేవాడు. నేను పరుగెత్తుకుంటూ వెళ్ళి వాణ్ని పిలుచుకువచ్చి, రొప్పుకుంటూ నిలబడేవాణ్ని. బుచ్చిలింగం మాట్లాడే అర్జంటు విషయం ఏమిటో తెలుసా?"

"ఊ.. ఏవిటోయ్.. కొత్తచెప్పులా?"

"అవునండీ...."

"మెరుస్తూ కనిపిస్తేనూ చూద్దామని.... బాగానే వున్నాయి.. ఇకనువ్వెళ్ళిరా.. నాకు పనుంది...." అనేవాడు.

కనీసం నేను రొప్పుకుంటూ చెమటలు కారుతూ పరుగెత్తికెళ్ళి పిలుచుకొచ్చినందుకైనా ఏదో ఒకటి కాస్సేపు మాట్లాడితే సంతృప్తిగా వుండేది. ఇటువంటి సంఘటనలు నిత్యం జరుగుతూండేవి.



పుట్టిన తేదీకి నా యీ కథలో మొదటివాక్యం చదవండి పర్మనెంట్ ఎడ్రసు, అన్నదాన సమాజం రోడ్, గవర్నరుపేట, విజయవాడ. రాసి అచ్చయిన వాటిల్లో ఎక్కువగా సెటైర్లే వాటిలో. ఇదే పత్రికలో కొద్దినెలల క్రితం ప్రచురించిన "భూమత్స్య గుండ్ర" పాఠకుల అభిమానం ఎక్కువగా పొందింది. శ్రీయుతులు గోపీచంద్, కొడవటిగంటి, పురాణం గార్లను ఎక్కువ అభిమానిస్తాను. ఎమ్వీయల్‌గారి ప్రోత్సాహం నాకెంతో ఉత్సాహం చిన్నప్పట్నించీ సరదాగా నేర్చుకున్న వెస్టర్న్ మ్యూజిక్, ప్రొఫెషన్‌గామారి మద్రాసు యూనివర్శిటీనుంచి, రికార్డింగ్ స్టూడియోలకి జంప్ చేశాను. దాదాపు 300 పిక్చర్స్‌లో ఎలక్ట్రానిక్ ఆర్గాన్, పియానో ఎకార్డియన్ ప్లే చేశాను. ప్రసుతం వ్యాపారంలో దిగాను. స్టేట్ చెస్ ఎసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ని

వ్యాపకాలు : సైగల్, తలత్, ముఖేష్ పాటలు పాడుకోవటం, ఆయిల్ పెయింటింగు, చిల్డ్రన్స్ సైకాలజీ స్టడీ చేయటం.

చెప్పడం మరిచాను నాకింకా పిల్లలు లేరు. ఎందుకంటే ఇంకా పెళ్ళిచేసుకోలేదు కాబటి. బహుమతి ఇచ్చినందుకు సంపాదకులకి కృతజ్ఞుడివి.

— ప్రసన్నకుమార్ సరాజు

ఇలా అందరికీ జరగదేం? కేవలం నేనే ఎందుకు వికిమ్ నయాను? నా చదువుకి తగ్గ వుద్యోగం నాకు రాకపోవటం నా నేరమా? బుచ్చిలింగం వద్ద వుద్యోగం మానేసి. వేరే వుద్యోగం దొరికేవరకూ నిరుద్యోగిగా వుండటానికి ధైర్యం చాలని నా ఆర్థిక పరిస్థితా?

కారణం ఏదైనా ఫలితం నేను బాధ

పడటమేగదా! కొన్నాళ్ళకి, ఒక కొత్త పద్ధతిని కనిపెట్టాడు బుచ్చిలింగం. తన కోసం అందమైన ఆడవాళ్ళను తెప్పించుకునేవాడు. తలుపులు దగ్గరగావేసి, లోపల వుండేవాడు. వల్చటి దోమ తెరలో రోజుకో అమ్మాయితో పడుకోవాలి. ఆ సమయంలో బెలు మోగించి, నన్ను పిలిచేవాడు.

నేను గదిలో అడుగు పెట్టగానే లోపల కనిపించే దృశ్యం. ఇద్దరూ దిగంబరంగా పడుకుని వుండటం.

"ఒక్క నిముషం అక్కడే నిల్చో. ఆ టేబిల్‌మీద పుస్తకాలున్నై. చదువుతూండు" అనేవాడు.

నేను అలాగే వాళ్ళ కామకలాపాలు చూస్తూ, యజమాని ఆజ్ఞ ప్రకారం టేబిల్ మీదున్న పుస్తకాలు చదివేవాణ్ణి.

అవి పచ్చి బూతు పుస్తకాలు. తెలుగు భాషలో వుండే బూతులన్నీ అందులో వుండేవి.

ఆ పుస్తకాలు చూస్తూ దోమ తెరలోంచీ కనిపించే వాళ్ళ సైయాటలు చూడటం నాకు పెద్ద శిక్ష.

సెక్సు కనిపించగానే కళ్ళు మూసుకునే ఆచారపరుణ్ణి కాదు నేను, ముప్పైఏళ్ళ వయస్సు- పెళ్ళికాలేదు. అటువంటి సమయంలో అది నాకు ఆనందాన్నిస్తుందా? లేక శిక్షా?

కొన్నిసార్లు యిలా జరిగాక నా మగతనం పోతూందేమో అన్న అనుమానం యెక్కువై పోయింది నాకు.

మనిషికి యేవైతే ముఖ్యమో, తిండి, విశ్రాంతి సెక్సు- ఈ మూడిటినీ నాకు చూపిస్తూ నాకు దక్కకుండా, నా మీద ఎక్స్‌పెరిమెంట్లు చేశాడా నికృష్టుడు.

ఎవరికీ చెప్పుకోలేను. ఈ బాధ పడలేను, చిక్కిపోయాను. మానసికంగా బాగా దెబ్బతిన్నాను. శారీరకంగా వాడిలిపోయాను. బతకటానికి యిచ్ఛపోయింది.

ఒకరోజు సరిగా సంవత్సరన్నర క్రితం నేను నిశ్చయించుకున్నాను. జీవితంలో మొదటిసారిగా, చివరి సారిగా కూడా ఈ మూడూ తనివితీరా అనుభవించాలని.

ఆ రోజు వర్క్ స్పాట్‌నించీ బుచ్చిలింగానికి చెప్పకుండా రిక్షాయెక్కి ఒక హోటల్‌కు వెళ్ళిపోయాను. మధ్యాన్నం పన్నెండుగంటలకు భోజనం చేయటం బుచ్చిలింగం దగ్గర చేరాక అదే మొదటి సారి. హాయిగా భోంచేసి ఒక గది తీసుకుని నిద్రపోయాను. కక్కుర్తిగా. నిద్రపోవటంలో సుఖాన్ని ఆ రోజు అనుభవించినంత నేను జీవితంలో ఏనాడు అనుభవించలేదు.


ప్రియమైన పాఠకులకు విలువైన ప్రచురణలు

| | | |
|---|---|---|
| రాగతరంగిణి (ఆంధ్రజ్యోతి సీరియల్) | పోటిబండ్ల విజయలక్ష్మి | 10.00 |
| విద్యాధరి (స్వాతి సీరియల్) | జంపాల నాగశిరోమణి | 8.00 |
| సుడిగాలి (ఆంధ్రప్రభ సీరియల్) | " " | 12.50 |
| ప్రేమమందిరం | రాచకొండ శ్రీదేవి | 8.00 |
| మాణిక్యవీణ | " " | 10.00 |
| నందిని | " " | 12.50 |
| మీసాల విష్ణుమూర్తి | అట్లూరి హజరా | 9.00 |

డీలక్స్ పబ్లికేషన్స్
పటూరు రోడ్
విజయవాడ-520 002



THE INSTITUTE OF ENGLISH STUDIES
ఆంగ్ల భాషాబోధక సంస్థ,
3, మొదటి మెయిన్‌రోడ్డు, లేక్ ఏరియా,
నుంగంబాక్కం, మదరాసు-600 034
(వళ్లువరుకోటము ప్రక్కన)

Dogs may bark
but caravan passes on

16 ఏండ్ల వయస్సునకు పైబడినవారు
అధికపక్షము
ఒక సంవత్సరములో
ఆంగ్లములో
సంభాషించుటకును, పరిచయము చేసికొనుటకును
తపాలా ద్వారా
విశ్రాంతి సమయములో
(ప్రారంభమునుండి కాని - లక్ష్యలక్షణ పరిశోధన పద్ధతిలో కాని
ఇంగ్లీషు
నేర్చుకోవచ్చును.



మనము ఏది చేసినను నలుగురు నాలుగు విధములుగా మాట్లాడెదరు-అపహసింతురు.
లోకులు కాకులు.
ఈ నలుగురు సంఘమునందు, విషసర్పము - పిచ్చి కుక్కలకన్నా భయంకరులు.
కుక్కలు మొరిగినను ఒంటెలపై వణిజులు తమ దారిన తాము పోవుదురు. (ఆంగ్ల సామెత)
ఆ నల్గురి మాటలను ఏనాడూ లెక్కించకుము.
ప్రగతికి చేయూత నిచ్చుటకు వేచియున్నది విద్య.

ప్రారంభించు క్రొత్త తరగతులగూర్చి నేరుగా వచ్చికాని, 25 పైసల తపాలాబిళ్లతో లేఖను వ్రాసికాని పూర్తి వివరములను తెలిసికొనండి. వెంటనే చేరండి.

చేరుటకై దరఖాస్తు చెయుటకు ఆఖరు తేదీకిని, పూర్తి వివరములకును వెంటనే లేఖను వ్రాయండి.

G.SHANMUGASUNDARAM, Principal

డబ్బు కావాలా?

రూ. 11/-లు పెట్టుబడితో మా (చైను పద్ధతి) స్కీములో సభ్యులుగా చేరి మీ బంధు మిత్రులను చేర్పించడం ద్వారా ఇంట్లో కూర్చుని ప్రతిరోజూ మనియార్డర్ల ద్వారా రూ. 34,952/-లు లాభం పొందండి

Sri Vigneswara Money Circulation

Govt. Regd No. 711.
Guindy. Madras-32.

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనా సరే వాసిరంగు మరియు ఎర్రమచ్చల రంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన మొదల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మమువలె మండి పోవును. ప్రచారం కొరకు 1 పీసా మందు ఉచితముగా పంపెదము. వెంటనే వ్రాయండి.

Jeevan kalyan (B.B-8)
P.O. KATRI SARAI (GAYA)

తెల్ల వెంట్రుకలు నివారణ

హెయిర్ డై వలన గాకుండా, శాశ్వతంగా తెల్ల వెంట్రుకలను మా సువాసన ఆయుర్వేదిక్ మన్ మోహిని హెయిర్ ఆయిల్ వలన ప్రకృతి సిద్ధమైన నల్ల రంగు పొందండి. మెదడు పని గలవారికి ఇది వరం.

ధర రు. 12/-: పూర్తి కోర్సు రు. 31/-

Uma Ayurved Bhavan (A N)
P.O. LALBIGHA (GAYA)

డా.పి వి.కె.రావ్, B.A. సెక్స్ స్పెషలిస్ట్



వైద్య విద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము సుఖరోగములకు, మా వసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడాచికిత్సగలదు.

రావూస్ క్లినిక్,

టి.బి రోడ్, తెనాలి, ఫోన : 700 & 1010


రాత్రి ఎనిమిది గంటలకి బుచ్చిలింగం ఇంటికి వెళ్ళాను. బయట డ్రైవర్ చెప్పాడు యజమాని మండిపడిపోతున్నాడట నామీద. నిర్లక్ష్యంగా నవ్వుకున్నాను.

లోపలికెళ్ళాను. పడకగది తలుపులు దగరికివేసి వున్నై. లోపలినుంచి అమ్మాయి కిలకిలలు, బుచ్చిలింగం బొంగురుగొంతు వినిపిస్తూంది.

వంటింట్లోకి వెళ్ళాను. టేబిల్ మీద అన్నీ పెట్టివున్నై. చపాతీలు, అన్నం, చికెన్ సిక్స్టీఫైవ్, మటన్ బిరియానీ, ఉడకబెట్టిన గుడ్లు, అరడజను ఆమ్లెట్లు, అరటికాయలు, చిప్స్, మీగడపెరుగు.

తాపీగా కూర్చుని భోంచేశాను, తృప్తిగా తిన్నాను. చేతులు కడుక్కొని మూతి తుడుచుకుంటూ వంటింట్లోంచీ బైట పడ్డాను. బెడ్‌రూం దగ్గరికివెళ్ళి, మెల్లగా తలుపులు తెరిచాను.

బుచ్చిలింగం నావైపు చూశాడు. పిచ్చి కోపంతో నన్ను బూతులు తిట్టాడు. అవి ఏ బూతు పుస్తకంలోనూ లేనివి. కొత్త పదాలు కనిపెట్టి తిట్టాడు.

లోపలికి వెళ్ళి తలుపు గడియ వేశాను. దగ్గరికెళ్ళి వాడి జబ్బ పట్టుకున్నాను

"ఇక లే అరగంటనించీ వున్నావుగా" అని లేవదీశాను. వాడికి ఆశ్చర్యంతో నోట్లోంచి మాట రాలేదు. ఎలా వచ్చిందో పిచ్చి బలం నాకు. బలవంతాన మంచం మీదనుంచీ కిందకు దొర్లించాను.

ఆ ఆడమనిషి బిత్తరపోయి చూస్తోంది. ఒంటిమీద నూలుపోగు లేదు.

నాలో జీవిత కాలమంతా అణచి పెట్టుకున్న కోర్కె ఒక్కసారిగా విజృంభించింది.

ఆ అమ్మాయిని ఆక్రమించుకునే ప్రయత్నంలో వుండగా బుచ్చిలింగం లేచి పెద్దగా అరవటం మొదలెట్టాడు.

నాకు చిరాకేసింది. ఆ సమయంలో వాడి అరుపువిని, ఎవడో రావటం, నావని డిస్టర్బ్ అవటం నాకిష్టంలేదు.

పడుకున్న వాడిని లేచాను. క్రితంరోజే సీలింగ్ ఫాన్ హైట్ కాస్త కిందకు దింపాలని, ఒక మీటర్ పొడుగు ఇనప రాడ్ తెప్పించాం. అది టేబిల్ మీదే వుంది. అది చేతిలోకి తీసుకుని, బుచ్చిలింగం కేసి చూశాను.

ఒంటిమీద బట్టల్లేకుండా వికృతంగా నిల్చున్నాడు. వాణ్ణి చూడగానే అన్నాళ్ళగా నా సుఖానికి, శుద్ధ్బాధకి నేను పడ్డకొరత ఒక్కసారిగా జ్ఞాపకం వచ్చింది.

రాడ్ పైకెత్తాను. ఒకసారి కాదు. ఇషం వచ్చినన్నిసార్లు వాడి తల మీద బాదాను. రక్తం వరదలు కారింది. తలబ్రద్దలైంది. ఎక్కడో బయట పోర్టికోలో నిల్చున్న డ్రైవర్‌కి పీడ అరుపులు వినపడలేదు.

చొక్కా దులుపుకుని ఆ అమ్మాయి వంక చూస్తే ఒణికిపోతోంది. ఇంకా నయం స్పృహతప్పి పోలేదు అనుకున్నాను.

నెమ్మదిగా ఆ అమ్మాయికి భయం లేదని చెప్పి, రెండు గంటలసేపు తనివి తీరా అనుభవించాను. ఇక ఎవ్వరూ డిస్టర్బ్ చేయరు.

మంచం పక్కనే బుచ్చిలింగం పడి వున్నాడు. వాడి తల పుచ్చకాయలా రెండు భాగా లయింది.

లోపలి నుంచి తెల్లగా బయటకు వచ్చింది.... ఏదో- అదేమిటో తెలుసా?

"వాడి ఇజం. అది కరుడుగట్టిన ఇజం.... నన్ను రంపాన పెట్టి భూలోకంలోనే నరకం చూపిన శాడిజం.... శాడిజం...."

"ఖైదీ నెంబర్ ఫార్టీ సెవెన్"

పిలుపుతోపాటు తలుపులు కిర్రుమన్న చప్పుడు వినిపించింది.

శివపాదం తలెత్తి చూశాడు. జైలర్ వచ్చాడు- ఇద్దరు సెంట్రీలతో.

దూరంగా జైలు గడియారం అయిదు గంటలు కొట్టింది.

ఇక గంట సరిగ్గా ఆరు గంటలకు ఉరి తీస్తారు యితన్ని. ఇప్పటివరకూ సజీవంగా తనతో మాట్లాడిన ఈ వ్యక్తి గంట తరువాత మరి వుండడు అనుకుని నిట్టూర్చాడు శివపాదం.

ఏదో గొణుక్కుంటున్న ఖైదీ నెంబర్ ఫార్టీ సెవెన్‌ని చూసి జాలిగా అతని భుజం తట్టాడు జైలర్.

తలెత్తి జైలర్ ముఖంలోకి చూశాడతను. వెంటనే జరగవలసింది గుర్తొచ్చిందతనికి.

లేచి నిల్చున్నాడు. అతని ముఖం నిర్మలంగావుంది. శివపాదంకూడా లేచి, అతని చెయ్యి పట్టుకుని ఆప్యాయంగా నొక్కి వదిలాడు.

జైలర్, ఖైదీని వెంటపెట్టుకుని సెల్ బయటకువెళ్ళి ఏదో జ్ఞాపకం వచ్చినట్లు మళ్ళీ లోపలికి వచ్చి, ఖైదీ పడుకునే పక్కవైపు చూశాడు.

గిన్నెనిండా చపాతీలు, కోడికూర, అలాగే వుంది. గోంగళిమీద భగవద్గీత వుంది.

అట్టమీద- కాళ్ళకు మొక్కుతున్న అర్జునుడికి శ్రీకృష్ణపరమాత్ముడు ఆశీర్వదిస్తూ ఏదో సెలవిస్తున్నాడు. ★